


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




నిజం గెలిచింది..
ప్రజాస్వామ్యం నిలిచింది
- భువనేశ్వరి

4

# జయహో చంద్రన్నా!

- శాసనసభలో సభ్యుల ఘనస్వాగతం
- ప్రమాణ స్వీకారవేళ సభలో ఉద్విగ్న వాతావరణం
- శపథం నెరవేర్చుకుని గౌరవ సభలో అడుగుపెట్టిన టీడీపీ అధినేత
- పవన్, లోకేష్ ప్రమాణ స్వీకారంతో పులకించిన అభిమానులు
- జగన్‌కు ప్రోటోకాల్‌కి మించి ప్రాధాన్యత.. చంద్రబాబు ఔదార్యం
- తొలిరోజు 172 మంది సభ్యుల ప్రమాణ స్వీకారం











2

## పొలిటికల్ పెన్‌కౌంటర్



"మన కార్యకర్తలు కష్టాల్లోనూ, నష్టాల్లోనూ మనతోనే నిలబడ్డారు. జెండాలు మోసి కష్టపడ్డారు. మనకు ఓట్లు వేసి దెబ్బలు కూడా తిన్నారు. ప్రతి కార్యకర్తకూ తోడుగా నిలిచి భరోసా ఇద్దాం" అని వైఎస్ జగన్ పార్టీ శ్రేణులకు సూచించారు.

కష్టాలు.. నష్టాలూ
యేదున్నరు వర్కర్లు!
కూటమి కొట్టిన దెబ్బకు
వైసీపీ చక్కర్లు!!

అదిగదిగో అటు చూడు
చిరిగె ఫ్యాను జెండాలు..!
కోలుకోని దెబ్బతగిలి
చెదిరిపోయె.. మూకలు!!

తన్నడమే తెలుసుగాని
నీకు బాధ తెలుసునా?
నువ్వు మేపిన ఖాకీలే
ఆ రుమలను మాపునా!!

నిన్ను నమ్మి మునిగినారు
ఇంకెక్కడి.. ధిలాసా!
ఇచ్చేందుకు ఏముందని..
నీకె లేదు భరోసా!!

-మహాదేవ

# స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవం



## నేడు బాధ్యతల స్వీకరణ

- వివరాలు 4 లో..

## ఆనవాయితీకి జగన్ తిలోదకాలు!

- స్పీకర్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి దూరం
- నేడు అసెంబ్లీకి హాజరు కారాదని వైసీపీ నిర్ణయం

5

## యువతిపై హత్యాచారం... చంద్రబాబు సీరియస్

- వెంటనే బాధిత కుటుంబాన్ని కలవాలని హోంమంత్రికి ఆదేశం
- మృతురాలి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థికసాయం
- నిందితులను గుర్తించి అరెస్ట్ చేయాలని డీజీపీకి ఆదేశం
- శాంతి, భద్రతలు తమ మొదటి ప్రాధాన్యత అని స్పష్టీకరణ

4

## సీజనల్ వ్యాధులను కట్టడి చేయండి

అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ ఆదేశం

5

## ఇది మరపురాని ఘట్టం: లోకేష్



3

## రోజు రోజుకూ విలువల్లో అధఃపాతాళానికి జగన్‌రెడ్డి

- వివరాలు 7 లో..

# జయహో చంద్రన్నా!





- శాసనసభలో సభ్యుల ఘనస్వాగతం
- ప్రమాణ స్వీకారవేళ సభలో ఉద్విగ్న వాతావరణం
- శపథం నెరవేర్చుకుని గౌరవ సభలో అడుగుపెట్టిన టీడీపీ అధినేత
- పవన్, లోకేష్ ప్రమాణ స్వీకారంతో పులకించిన అభిమానులు
- జగన్‌కు ప్రోటోకాల్‌కి మించి ప్రాధాన్యత.. చంద్రబాబు ఔదార్యం
- తొలిరోజు 172 మంది సభ్యుల ప్రమాణ స్వీకారం

అమరావతి(చైతన్యరథం): అధినేత శపథం నెరవేర్చుకుని ముఖ్యమంత్రి హోదాలోనే తిరిగి శాసన సభలో అడుగుపెడుతున్నారని టీడీపీ సభ్యులందరిలో ఉద్విగ్నత, ముఖాల్లో పట్టరాని సంతోషం, ఉల్లాసభరిత వాతావరణంలో జయజయధ్వానాల మధ్య నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా నాలుగోసారి శాసనసభలో అడుగుపెట్టారు. ప్రతిన నేరవేర్చుకునే క్రమంలో ఎన్నికల యుద్ధంలో అఖండ విజయం సాధించి సగౌరంగా సభలో అడుగుపెడుతున్న చంద్రన్నకు ఎమ్మెల్యేలు ఘనస్వాగతం పలికారు. ఉండవల్లిలోని తన నివాసం నుండి శుక్రవారం ఉదయం బయలుదేరి తొలుత వెంకటపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన అనంతరం శాసనసభకు చేరుకున్న సీఎం చంద్రబాబునాయుడు అసెంబ్లీ మెట్లకు ప్రణ మిల్లి నమస్కారం చేశారు. ఈ భావోద్వేగ సన్ని వేశంతో అనేక మంది ఎమ్మెల్యేలు కదిలిపోయి హర్ష ధ్వానాలు చేశారు.అసెంబ్లీ లోపలికి చంద్రబాబుకు పూర్ణ కుంభంతో వేద పండితులు స్వాగతం పలికారు. తన ఛాంబర్‌లోకి వచ్చిన వెంటనే.. చంద్రబాబుకు పండితులు ఆశీర్వచనం పలికారు. అనంతరం గౌరవ సభలోకి సీఎం చంద్రబాబు అడుగు పెట్టగానే.. కూటమి ఎమ్మెల్యేలు, మంత్రులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 'నిజం గెలిచింది..ప్రజాస్వామ్యం నిలిచింది' అంటూ తెదేపా ఎమ్మెల్యేలు ప్రకా ర్డులు ప్రదర్శించారు. సభలోకి అడుగుపెట్టిన వెంటనే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ప్రమాణ స్వీకార కార్యక్రమం మొదలయింది.



శాసనసభలో తొలుత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేశారు. ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మంత్రులు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, నారా లోకేష్, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, డోలా బాల వీరాంజనేయస్వామి, బీసీ జనార్దన్‌రెడ్డి, ఎస్.సవిత, గుమ్మడి సంధ్యారాణి, కందుల దుర్గేష్,ఎన్ఎండీ ఫరూక్, పొంగూరు నారాయణ, కొలుసు పార్థసారథి, ఆనం రామనారాయణరెడ్డి, మండిపల్లి రామ ప్రసాదరెడ్డి, గొట్టిపాటి రవికుమార్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్,అనగాని సత్యప్రసాద్,కొండపల్లి శ్రీనివాస్, వాసంసెట్టి సుభాష్‌తో ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం మిగతా సభ్యులు ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులు.. చంద్రబాబు దగ్గరకు వెళ్లి కృతజ్ఞతతో నమస్కరించారు. కొందరైతే పాదాభివందనం కూడా చేశారు. చంద్రబాబుతో పాటు, పవన్, లోకేష్ దగ్గరకూ వెళ్లి సభ్యులు నమస్కరించారు. సభలో మొత్తం 175 మంది సభ్యుల కుగాను తొలిరోజు 172మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. వేరువేరు కారణాలతో ముగ్గురు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయలేక పోయారు.

## ప్రజాక్షేత్రంలో బదులు తీర్చుకుని..

సరిగ్గా 2021 నవంబర్ 19న సాక్షాత్తూ శాసన సభలో తన సతీమణిని అవమానించి మాట్లాడటంతో చంద్రబాబు కన్నీటి పర్యంతమయ్యారు. తన సతీమణి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా అసెంబ్లీలో కొందరు వైసీపీ సభ్యులు మాట్లాడటం,సభా నాయకుడిగా వారించాల్సిన అప్పటి సీఎం జగన్ వెకిలి నవ్వులతో వారిని ప్రోత్సహించడంతో చంద్రబాబు ఆ రోజు తీవ్ర మనస్తాపం చెందారు. నాటి చంద్రబాబు ఆవేదన, కన్నీటిని కూడా వైసీపీ నేతలతో పాటు జగన్‌రెడ్డి సైతం హేళన చేశారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన చంద్రబాబు కౌరవ సభను గౌరవ సభగా చేసి తిరిగి ముఖ్యమంత్రిగానే ఈ సభలో అడుగు పెడతానని శపథం చేసి వెళ్లి పోయారు. ఇన్నేళ్లూ పరువుకోసం బతికాను.. అలాంటిది ఈ రోజు సభలో నా భార్య ప్రస్తావన తెచ్చి అసభ్య వ్యాఖ్యలు చేశారు..ఇది గౌరవ సభ కాదు, కౌరవ సభ.. ఇలాంటి సభలో నేనుండను..మళ్లీ ముఖ్యమంత్రిగానే ఈ సభలో అడుగుపెడతాను.. లేకపోతే నాకు రాజకీయాలే వద్దు.. మీ అందరికీ ఓ నమస్కారం.. అని చంద్రబాబు తీవ్ర అవమానభారంతో భీషణ ప్రతిజ్ఞ చేశారు. ఆ రోజు నుంచీ ఆయన అసెంబ్లీ సమావేశాలకు వెళ్లలేదు. ప్రజాక్షేత్రంలోనే వైసీపీపై బదులు తీర్చుకుని, ప్రతిజ్ఞ నెరవేర్చుకున్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగానే సభలో అడుగు పెట్టారు.

## కోట్లమందికి భావోద్వేగం

ఈసారి అసెంబ్లీలో కొన్ని దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిపోయాయి.అవి కోట్ల మందికి భావోద్వేగాన్ని కలిగించాయి. అన్న మాట ప్రకారమే చంద్రబాబు మళ్లీ సీఎంగా సభకు రావడం, ప్రమాణ స్వీకారం చేయడంతో టీడీపీ ఎమ్మెల్యేలు, టీవీల్లో ప్రత్యక్ష ప్రసారం చూస్తున్న కోట్లాది అభిమానులు పులకరించి పోయారు.

అదేవిధంగా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయడం కూడా ఆయన అభిమానులకు ఎంతో ఉద్వేగానికి గురిచేసింది. జనసేన పార్టీపెట్టి పదేళ్లు దాటిపోగా..ఇన్నాళ్లకు పవన్ ఎమ్మెల్యేగా గెలిచాడు. 2014లో ఆయన పోటీయే చేయలేదు. 2019లో రెండుచోట్లా పోటీచేసి ఓడిపోయాడు. దీంతో వైసీపీ నుంచి ఆయన ఎన్ని అవమానాలు ఎదుర్కొన్నారో తెలిసిందే. పవన్‌ను అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వ బోమంటూ పలువురువైసీపీ నేతలు ఎద్దేవా చేశారు. అయితే పవన్ ఇప్పుడు ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించడమే కాదు.. డిప్యూటీ చీఫ్ మినిస్టర్ అయి ఐదు మంత్రిత్వ శాఖలను నిర్వహించబోతున్నారు. ఈ నేపథ్యంలో పవన్ ప్రమాణ స్వీకారం దృశ్యాలు జనసైనికులకు తీవ్ర భావోద్వేగాన్ని కలిగించాయి.

పవన్‌లాగే గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలవక పోడం పై వైసీపీ నుంచి ఎన్నో మాటలు పడ్డ నారా లోకేష్ సైతం భారీమెజారిటీతో నెగ్గి అసెంబ్లీలో అడుగు పెట్టి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయడం కూడా తెలుగు దేశం అభిమానులకు గూస్‌బంప్స్ తెప్పించింది.

కూటమి అభిమానుల పరిస్థితి ఇలా ఉంటే.. వైసీపీ వాళ్లకు మాత్రం శుక్రవారం నాటి దృశ్యాలు ఎంత మాత్రం మింగుడుపడనివే. ఇదే సభలో ఐదేళ్లు ఎక్కడ లేని అహంకారం ప్రదర్శించిన జగన్.. ఈసారి ప్రతిపక్ష హోదా కూడా కోల్పోయి కేవలం 11 మంది ఎమ్మెల్యేలతో సభలో అడుగుపెట్టడం.. ప్రమాణ స్వీకారం సమయంలో పేరు కూడా సరిగా పలకలేక తడబడడం.. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే సభలో ఉండకుండా తన ఛాంబర్‌కు వెళ్లిపోవడం.. చర్చనీయాంశంగా మారింది.

### లోకేష్‌ను ఆశీర్వదించిన బాలయ్య

మంగళగిరి ఎమ్మెల్యే లోకేష్‌ను నిండు సభలో ఆయన మామ, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీర్వదించటం హైలెట్‌గా నిలిచింది. సభ లోకి అడుగుపెట్టిన బాలకృష్ణ.. లోకేష్ స్థానం వద్దకు వెళ్లి తలమీద చెయ్యివేసి నిండు మనసుతో ఆశీర్వదిం చారు. లోకేష్ కూడా ముకుళిత హస్తాలతో వినమ్ర పూర్వకంగా బాలయ్య ఆశీర్వాదం స్వీకరించారు.



## జగన్‌కు ప్రోటోకాల్‌కు మించి ప్రాధాన్యత!

కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోమని ప్రజాస్వామ్యయుతంగా, పారదర్శకంగా వ్యవహరిస్తామని ప్రకటించిన కూటమి ప్రభుత్వం అందుకు అనుగుణంగానే వ్యవహరించింది. ఈమేరకు అసెంబ్లీ ప్రాంగణంలోకి మంత్రుల వాహనాలతో సమానంగా మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి వాహనాన్ని అనుమతించేందుకు సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం జగన్‌రెడ్డి ఓ సాధారణ ఎమ్మెల్యే మాత్రమే. ఇటీవలి ఎన్నికల్లో వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. దీంతో ప్రోటోకాల్ ప్రకారం జగన్‌రెడ్డి వాహనానికి అనుమతి ఉండదు. కానీ, మాజీ ముఖ్యమంత్రిగా ఆయనకు గౌరవమిస్తూ.. గేటు దాటి అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతించినట్లు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల తెలిపారు. దీంతో వైసీపీ సర్కార్ వ్యవహరించినట్టుగా కక్ష సాధింపులు ఉండవని ప్రకటించినట్లునే కూటమి ప్రభుత్వం జగన్‌కు ప్రాధాన్యతఇచ్చింది. అదే విధంగా మంత్రుల ప్రమాణ స్వీకారం ముగిసిన తరువాత జగన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసేందుకు అనుమతించి సీఎం చంద్రబాబు మరోసారి ఉదారత చాటుకున్నారు. మామూలు ఎమ్మెల్యేగా అయితే అక్షర క్రమంలో ఆయన పేరు ఎప్పుడు వస్తే జగన్‌రెడ్డి అప్పుడు ప్రమాణ స్వీకారం చేయాల్సివచ్చేది. ప్రభుత్వం ఇంత ఉదారంగా వ్యవహరించినా జగన్‌రెడ్డి తన దొంగ నైజాన్ని మార్చుకోలేదు. ప్రమాణ స్వీకారానికి అసెంబ్లీ వెనుక గేటుగుండా వచ్చారు. సభలోకి వచ్చిన జగన్‌రెడ్డి తలెత్తి చూసేందుకు కూడా ప్రయత్నించకపోవడం గమనార్హం. ప్రమాణస్వీకారం ముగిసిన తర్వాత ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి వద్దకు వెళ్లి నమస్కరించి మాట్లాడిన జగన్.. ఆయన కళ్లలోకి కూడా సరిగాచూడలేక తలదించుకొని అక్కడి నుంచి వెళ్ళిపోయారు. ఒకప్పుడు 151 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని అధికారగర్వంతో విర్రవీగిన జగన్.. నేడు కేవలం తనతో సహా 11 మందితో సభకు వెళ్లాల్సిన కర్మ ఫలితాన్ని అనుభవిస్తున్నారు.



చైతన్యరథం



# ఇది మరపురాని ఘట్టం: లోకేష్

అమరావతి: మంగళగిరి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో తొలిసారి అసెంబ్లీ లోకి అడుగుపెట్టి శాసనసభ్యుడిగా ప్రమాణం చేయడం తన జీవితంలో మరపురాని ఘట్టం. అని రాష్ట్ర విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఐదేళ్ల క్రితం ఓడినచోటే రికార్డుస్థాయి మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిన మంగళగిరి ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. ప్రజలు తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ అవకాశాన్ని వారి సంక్షేమం, అభివృద్ధి కోసమే వినియోగిస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమి నేతృత్వాన కొలువైన ప్రజాప్రభుత్వం కోట్లమంది ప్రజల ఆశలు, ఆకాంక్షల మేరకు పనిచేస్తుందన్నారు.





















చైతన్యరథం

## సీజనల్ వ్యాధులను కట్టడి చేయండి

- అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ ఆదేశం



అమరావతి: సీజనల్ వ్యాధుల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా సీజనల్ వ్యాధుల కట్టడిపై అసెంబ్లీ కమిటీ హాల్‌లో శుక్ర వారం పవన్ కళ్యాణ్ సమీక్ష నిర్వహించారు. సమావేశానికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, పురపాలకశాఖ మంత్రి నారాయణ, సీఎస్ నీరబ్‌కుమార్‌ప్రసాద్, పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్, ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టీ.కృష్ణబాబు తదితరులు హాజరయ్యారు. 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం వ్యవహారంపై అధికారులను పవన్ నిలదీశారు. [illegible]

## బీజేపీ పెద్దలతో టచ్‌లో మిథున్‌రెడ్డి

- మీడియాతో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

[illegible]

## గవర్నర్ కార్యదర్శిగా హరి జవహర్‌లాల్

[illegible]

# ఆనవాయితీకి జగన్ తిలోదకాలు!



- స్పీకర్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి దూరం
- నేడు అసెంబ్లీకి హాజరుకారాదని వైసీపీ నిర్ణయం

[illegible]

**వెనక గేటు నుంచి అసెంబ్లీకి..**

[illegible]

# వాసుదేవరెడ్డిపై చర్యలు తీసుకోవాలి

- మునిరామయ్య నివేదికను పరిగణలోకి తీసుకోవాలి
- సీఐడీ ఏడీజీకి టీడీపీ నేత వర్ల రామయ్య లేఖ

[illegible]



వాసుదేవరెడ్డి విల్లాలో సీఐడీ సోదాలు

[illegible]

## సముద్రంలో కొట్టుకుపోయి

# ముగ్గురు మృతి, మరొకరు గల్లంతు

[illegible]

**కలెక్టర్, ఎస్పీకి మంత్రి గొట్టిపాటి ఫోన్**



[illegible]

# భయపెట్టి రాజీనామా చేయించారు

## వాలంటీర్ల ఫిర్యాదు, కొడాలి నానిపై కేసు

[illegible]

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### ముష్కర మూకల ఆటకట్టు!

[illegible]

# అతి సర్వత్ర వర్జయేత్!

[illegible]

విజయ ప్రసాద్

[illegible]

## మాటకు మాట



[illegible]



[illegible]

చైతన్యరథం

# మహత్తర ఘట్టంలో మహనీయుని ఆనందం











# టీడీపీ కేంద్ర కార్యాలయంలో యోగా వర్క్ షాప్




అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం యోగా వర్క్ షాప్ నిర్వహించారు. టీడీపీ ఎంపవర్‌మెంట్ సెంటర్‌కు చెందిన యామిని పెంద్యాల ఆధ్వర్యంలో జరిగిన ఈ వర్క్ షాప్‌లో 65 మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. యామినితో పాటు, ఈ వర్క్‌షాప్‌కు వీఐటీ అమరావతిలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ అగస్ గోస్వామి, ఐటీ బిజినెస్ అనలిస్ట్ అయిన ఎస్ లీలా శ్రీనివాస్ హాజరయ్యారు.











